
## రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలి




**వివరాలు మెయిన్‌లో...**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 06 | మార్చి, 2026 | పేజీలు :06

# పచ్చని పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏక్సైజ్ శాఖ అధికారులు



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మారుమూల ఏజెన్సీ గ్రామీణ ప్రాంత పల్లెల్లో పచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న గుడుంబా తక్కువ ధరతో రిమ్మ ఎక్కువస్తుందనే కోణంలో పల్లెల్లో అనేక మంది యువత మద్యానికి బానిసలవ్వుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా అమ్మకాన్ని అధికారికంగా నిషేధించినప్పటికీ ఏజెన్సీ గ్రామీణ ప్రాంత పల్లెల్లో ఏరులై పారుతుంది. ఛత్తిస్ ఘడ్ రాష్టం గోదావరి తీరం నుండి. మరియు పక్క మండలాల నుండి. కన్నాయిగూడెం. మండలానికి గుడుంబాను రాత్రి. పగలు అనే తేడా లేకుండా ద్విచక్రవాహనాల ద్వారా అక్రమంగా తరలించి విక్రయాలు జరుపుతున్నారు. అడ్డదారిలో డబ్బు సంపాదించాలనే కోణంలో అక్రమార్కులు విచ్చలవిడిగా గుడుంబా సరఫరా చేస్తూన్నారు. నిఘ పెట్టాల్సిన ఏక్సైజ్ శాఖ, అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడంలేదని ఆరోపణలు మండల వ్యాప్తంగా వినిస్తున్నాయి. కన్నాయిగూడెం మండలంలోని నాటుసార పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలవుతున్న యువకుల ఎంతోమంది కుటుంబాలు చిన్నాభిన్నమౌతున్న సంఘటనలు మరెన్నోఉన్నాయి. నాటుసార తయారీకి బెల్లంతో పాటు విషమూలికలు పట్టికి, యూరియా, అమోనియా, నాగాస్వరం బిల్లలు, టాబ్లెట్స్ ఇవే కాకుండా చెట్ల నుండి తీసుకోబడిన కొన్ని రసాయనాల విషపదార్థాలను కలిపి తయారు చేయడంతో అలా తయారైనటువంటి నాటు సారాను సేవించిన వ్యక్తులకు ఊపిరితిత్తులు పాడవటం క్యాన్సర్, అల్సర్ వంటి మరిన్నో రోగాల సమస్యలకు దారి తీస్తున్నాయి. నాటుసార బహిరంగానే విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఏక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో ప్రజల్లో అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. గ్రామాల్లో పుష్కలంగా నాటు సారా లభించడంతో అధిక మొత్తంలో సేవించిన అనారోగ్య పాలవుతున్నారు. ఒక వైపు ప్రభుత్వం గుడుంబా విక్రయలు జరిపే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయమని చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు. నిఘా పెట్టాల్సిన ఏక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నాటుసార వ్యాపారస్తులు మండలంలో రాజ్యమేలుతున్నారు. పోలీస్ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు చేస్తున్నపుడు. ఎదురైన నాటుసార సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని అడపా దడపా కేసులు నమోదు చేసినప్పటికి. గుడుంబా వ్యాపారాలు రవాణా చేయడం మానడం లేదని. ఏక్సైజ్ శాఖ అధికారులు మండలంలో ఎ ఒక్క రోజు కూడ గుడుంబా వ్యాపారులపై దాడులు నిర్వహించిన దాకలాలు లేవని తీవ్రమైన అపోహాలు మండల ప్రజలకు వ్యక్తమాతున్నాయి. ఇకనైనా ఏక్సైజ్ అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి నాటుసార విక్రయాలు అరికట్టాలని కన్నాయిగూడెం. మండలంలోని ఆయా గ్రామాల మహిళాలు, యువకులు, ప్రజలు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు.

## నూతన జిజిహెచ్ నిర్మాణం ... స్పోర్ట్స్ వసతుల అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

### మూడు నెలల్లోపు పూర్తి చేయాలి
### కలెక్టర్ పి.ప్రావీణ్య




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే లక్ష్యంతో నిర్మించబడుతున్న 273 కోట్ల విలువైన నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం ఆకస్మికంగ పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఆసుప్రతి నిర్మాణ పనులు ,మెడికల్ కళాశాలలో స్పోర్ట్స్ పనులను సమీక్షిస్తు అధికారులను పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత భవనంలో ఉన్న వంద పడకలను టీహబ్బును రిలోకేట్ చేసే భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం మెడికల్ కళాశాలలో జరుగుతున్న క్రీడ అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో నిర్మాణం జరుగుతున్న ఈ స్పోర్ట్స్ సదుపాయాలను మూడు నెలల్లోపు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సంబందిత అదికారులను ఆదేశించారు. విద్యార్థుల శారీరకాభివృద్ధికి ఆరోగ్య పరిరక్షణ కు క్రీడా ప్రతిభ పెంపొందిచడానికి ఈ సదుపాయలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిజిహెచ్ లోన యూడి ఐడి ,వార్డును ,కేన్సర్ కేర్ సెంటర్ ను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల స్థాయి మరింత ఉన్నతంగా తీసకెళ్లేందుకు విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల స్థాయిని మరింత ఉన్నతంగా తీసుకెళ్లేందుకు విభాగాలు సమన్వయంతో విదులు నిర్వహించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ నిర్ణీత కాలానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీ కృష్ణ, సంబందత ఇంజనీరింగ్ అదికారులు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి



**ప్రజాపక్షం/ములుగు:**ఇందిరా మహిళా శక్తి భవన నిర్మానం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఇంచర్ల శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవన నిర్మాణ పనులు అత్యంత నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, ఫ్లోరింగ్, పెయింటింగ్ తదితర పనులను వేగంగా పూర్తి చేయాలని నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, డిఈ లింగారెడ్డి, గుత్తేదారు కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: సంతను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య అన్నారు. గురువారం మండలంలోని గూడూరు గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నూతనంగా అంగడిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువారం గ్రామంలో సంతను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణ్, నాయకులు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## కష్టపడితేనే ఉన్నత లక్ష్యాలను సాధిస్తాం

ప్రజాపక్షం/పాలకుర్తి: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గంటా రవీందర్ అన్నారు. ఈనెల 14వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో గురువారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవింలో ఏదైనా సాధించాలన్న కసి, పట్టుదలతో పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్సయ్య, నవీన్, ప్రసాదరావు, ప్రిన్సిపల్ స్వరూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం: సర్పంచ్

ప్రజాపక్షం/బచ్చన్నపేట: గోపాల్ నగర్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని సర్పంచ్ పేరబోయిన కల్యాణి పరుశరాములు అన్నారు. మండలంలోని గోపాల్నగర్ గ్రామాభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సర్పంచ్ పేరబోయిన కళ్యాణి పరుశరాములు రూ.20లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటికి శాశ్వత పరిష్కారం చూపుతున్నామని గ్రామానికి మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఉప సర్పంచ్ చింతల కర్ణాకర్, వార్డు మెంబర్లు , నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ప్రజాపక్షం/బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి 15 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అనేక ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని బచ్చన్నపేట ఎంపీడీవో మమతాభాయ్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ 6న సన్నాహక సమావేశం, కార్యాలయాలలో ఉన్న స్క్రాప్, నియోపయోగంగా ఉన్న పదార్థాల తొలగింపు, 7న పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, మార్కెట్లు, బస్టాండ్స్ పరిశుభ్రంగా ఉంచడం, ఇతర తేదీలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వైభవంగా వేంకటేశ్వరుడి కళ్యాణోత్సవం..

### భారీగా తరలివచ్చిన భక్తులు



ప్రజాపక్షం/నర్సింహులపేట: మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన వేంకటేశ్వర స్వామి పద్మవతి,అలివేలుమంగమ్మ కళ్యాణోత్సవం బుధవారం రాత్రి అంగరంగవైభవంగా జరిగింది.ప్రధాన అర్చకులు నందనాచార్యులు,రామాచార్యులు,కేశవచార్యుల పర్యవేక్షణలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిపై ఊరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు.ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శాశ్వత బ్రహ్మోత్సావాల పుష్పాలంకరణ దాత తల్లాడ రమేష్ ఉష దంపతులు తెచ్చిన అలంకరణ సామాగ్రితో అలంకరించారు.పాల్గుణ శుద్ధ పౌర్ణమి రాత్రి స్వామివారి కళ్యాణం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ అంగరంగవైభవంగా జరిగింది.కళ్యాణాన్ని తిలకించడానికి మండలంతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణం వీక్షించారు.బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై మాలోతు సురేష్ బందోబస్తు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ విజయ్పాల్ రెడ్డి,ఈవో వెంకటేశ్వరావు,తాహశీల్దారు రమేష్బాబు,సర్పంచ్ యాకయ్య,ఉపసర్పంచ్కాసయాకయ్య,లీడర్లుజినుకలరమేష్,దస్రునాయక్, రాజేందర్,సోమిరెడ్డి,రేఖ అనిల్,నిమ్మలశ్రీను పాల్గొన్నా రు.

## కన్నతల్లిపై గొడ్డలితో దాడి



ప్రజాపక్షం/తొర్రూరు : కన్నతల్లిపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన మండలంలోని చెర్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఉన్న కొడుకు తన కన్నతల్లిపై గొడ్డలితో దాడి చేయడంలో గ్రామంలో తీవ్ర కలకలం రేగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెర్లపాలెం గ్రామానికి చెందిన చిట్టిమల్ల లచ్చమ్మ ఇంట్లో మంచంపై విశ్రాంతి తీసుకుంటు ఉండగా అదే సమయంలో ఆమె కుమారుడు చిట్టిమల్ల యాకయ్య(అజీమ్) మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. మద్యం తాగడానికి డబ్బులు కావాలని తల్లిని అడగగా ఆమె వద్ద డబ్బులు లేవని చెప్పడంతో ఆగ్రహించిన యాకయ్య ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకొని ఆమెపై దాడి చేశాడు. చేతులు, మెడ, ఛాతి భాగాల్లో తీవ్రంగా దాడి చేయడంతో లచ్చమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. లచ్చమ్మ కేకలు వేయడంతో స్థానికులు వచ్చి వెంటనే 108కు సమాచారం అందించారు. గాయపడిన లచ్చమ్మను వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం లచ్చమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నిందిదుతు యాకయ్యను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తొర్రూరు ఎస్ఐ జి.ఉపేందర్ తెలిపారు.

# హైస్కూల్లో మాక్ అసెంబ్లీ..




ప్రజాపక్షం/నర్సింహులపేట: మండల కేంద్రంలోని హైస్కూల్లోని సూడెంట్లు గురువారం మాక్ అసెంబ్లీని నిర్వహించారు.ఈ సందర్భంగా స్టూడెంట్లలో కొందరు గవర్నర్,స్పీకర్,సీఎం,డిప్యూటీ సీఎం,మంత్రులు,ఎమ్మెల్యేలుగా,ప్రతిపక్ష లీడర్లుగా వ్యవహరించారు.కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ నిర్వహించి అసెంబ్లీ విధివిధానాలు,చర్చలు బిల్లులపైనా వాదోపవాదాలు వినిపించారు.చర్చల్లో భాగంగాప్రశ్నోత్తరాలను లేవదీసి జవాబులు చెప్పడం సభ వాయిదాలు,జీరో అవర్ గురించి వివరించారు.ఆనంతరం స్కూల్లో సెల్ఫీ క్విజ్ నిర్వహించారు.అసెంబ్లీలో భాగంగా గవర్నర్గా మహాస్వి,స్పీకర్గా శ్రీవాణి,సీఎంగా ఎండి అయేషా,డిప్యూటీ సీఎంగా సాగర్,ప్రతిపక్ష లీడర్లుగా శిరీష,సంఘవి,సందీప్లు ఉన్నారు.కార్యక్రమంలో ఎంఈవో రామ్మోహన్ రావు,ఇంచార్జి హెచ్ఎం రమాదేవి,టీచర్లు ఎల్లారెడ్డి,నరేందర్ పాల్గొన్నారు.

# చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి



ప్రజాపక్షం/తొర్రూరు : కాంగ్రెస్లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పొను గోటి సోమేశ్వర్రావు అన్నారు. డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వర్ రావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర్రావు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తివంచన లేకుండా పోరాడమని, ఇరువురు పార్టీ నాయకులు బీఆర్ఎస్తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడం లేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల హరిప్రసాద్, రామసహాయం కిష్టకిశోర్రెడ్డిలే కారణమన్నారు. వీరి తీరు పట్ల పార్టీకి జరుగుతున్న నష్టంపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డిలకు వివరించామన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్కు ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల హరిప్రసాద్, కిశోర్రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని అన్నారు. వీరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జలకం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్రెడ్డి, తాళ్లపల్లి రమేశ్గౌడ్, సురేందర్రాజు, జాటోతు రవినాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో అజయ్సారథిరెడ్డి దంపతుల పూజలు

ప్రజాపక్షం/మహబూబాబాద్:ఆధ్యాత్మిక సేవలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 33 వ వార్డు కౌన్సిలర్ బి అజయ్ సారథి రెడ్డి స్వాతి దంపతులు నేడు గురువారం సందర్భంగా సాయిబాబా గుడిలో పూజలు నిర్వహించారు. అన్నదానంలో పాల్గొన్న భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ 33 వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సాయిబాబా టెంపుల్ ట్రస్ట్ బాధ్యులు బి అజయ్ రెడ్డి స్వాతి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా టెంపుల్ బాధ్యులు పెరుగు కుమార్, లింగ్యా నాయక్, నీలం వెంకటేశ్వర్లు, బండి వెంకటరామ నరసయ్య, బిరు సాయి పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యే కడియం


ప్రజాపక్షం/జనగామ: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని లింగాలఘనపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కేజీబీవీ పాఠశాల వద్ద కార్యక్రమాన్ని స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించనున్నారని డీఎంహెచ్వో మల్లిఖార్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సర్పంచ్, వార్డు సభ్యులు హాజరుకానున్నారు. కావున జిల్లా ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## సమరానికి సన్నద్ధం అవుతున్న గ్రామ పంచాయతీ ఉద్యోగులు

### నేటి నుంచి ఆందోళనలకు సిద్ధం

ప్రజాపక్షం/బచ్చన్నపేట: సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయితీ ఉద్యోగులు సమరానికి సన్నద్ధం అవుతున్నారని సీఐటీయూ జిల్లా నాయకులు రాపర్తి రాజు, గ్రామ పంచాయితీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లాచారి, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిలో భాగంగానే ఈ నెల 6 నుంచి కార్యాచరణ ప్రకటించినుందని, తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో పంచాయితీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేలా కార్యచరణ వెల్లడించిందన్నారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు నేటి నుంచి ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చిందన్నారు. ఈనెల 6, 7 తేదీలలో ఉద్యోగులు ఎంపీడీవో కార్యాలయాల ఎదుట వేతనాలు ప్రభుత్వమే వారి ఖాతాలలో వేయాలని, అదేవిధంగా ప్రభుత్వం మార్చి2, 2026న జారీ చేసిన మెమోను దగ్ధం చేయాలన్నారు. మార్చి 12 నుంచి 14 వరకు అన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందచేయనున్నట్లు తెలిపారు. మార్చి 17న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా కమిటీలు, మండల కమిటీలను సన్నద్ధం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.

## వృత్తిని మరుస్తున్న ప్రభుత్వ ఉద్యోగి



ప్రజాపక్షం/ములుగు:జిల్లాలోని వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్నటువంటి వెటర్నరీ హాస్పటల్ ఉదయం 10 గంటలు అవుతున్న వృత్తిని మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు హాస్పటల్కు వస్తూ ఉన్నాడని గ్రామస్తులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే పాలంపేట గ్రామంలో ఉన్న వెటర్నరీ హాస్పటల్ డాక్టర్ ప్రతి రోజు ఒకే తంతు ఉదయం 10 అయినా గానీ సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వచ్చి ఉద్యోగం చేస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు. రైతుల వద్ద ఉన్న బర్లు, గేదెలు, మేకలు వీటికి రోగాలు రాకుండా కాపాడే డాక్టర్ సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వస్తున్నాడని రైతులు అంటున్నారు. అలాగే ఉదయం పది అయినా రాని డాక్టర్ వచ్చిన రోజు ఒకే గంట ఉండి 12గంటల లోపే మరల హాస్పటల్ క్లోజ్ చేసుకొని తిరుగు ప్రయాణం చేస్తున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. ఇలాంటి డాక్టర్పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పలు వివాహ వేడుకలకు హజరైన ఎంపి ఈటల

ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు మాజీ మంత్రి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ హజరై నూతన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈటల వెంట కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, మాదన్నపేట సర్పంచ్ కత్తి రమేష్, పంగిడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, బిజెపి పార్టీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, కుందం శ్రీను, పిల్లి సతీష్, సుభాష్, రాజు, రమేష్, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనం ప్రారంభం

ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండలం పెంచికల పేట గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మహిళ సమావేశ భవనం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ప్రారంభించడం జరిగినది. గతంలో ఉన్నటువంటి పాత భవన నిర్మాణ స్థలంలోనే కొత్త భవనము నిర్మించుటకు 10 లక్షలు ఎన్ఆర్ఇజిఎస్ నుండి మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి బుచ్చిరెడ్డి, మహిళా భవనం స్థానిక కాంగ్రెస్ లీడర్ మండపల్లి కిరణ్ కాంట్రాక్ట్ తీసుకొని నిర్మించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుసుమ రవి, స్థానిక కాంగ్రెస్ లీడర్లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రైతు మృతి

ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన సుధటి కొండల్ రావు(58) వ్యవసాయ పనుల నిమిత్తం తమ పంట పొలానికి వెళ్ళగా ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ వైర్ తగిలి కొండల్ రావు అక్కడే మృతి చెందాడు. గమనించిన సమీపంలోని రైతులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కమలాపూర్ సిఐ నవీన్, ఎస్ఐ దిలీప్ సంఘటన స్థలానికి వెళ్ళి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజిఎం కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## ప్రమాదాలు జరగకుండా సూచికలు ఏర్పాటు

ప్రజాపక్షం/కమలాపూర్:ఈనెల 1న లక్ష్మీపూర్ గ్రామంలో మోటర్ సైకిల్ ప్రమాదంలో శనిగరం గ్రామానికి చెందిన బండ వినయ్ కుమార్(20), పట్టేముల నాగరాజు(25) డివైడర్ ను ఢీకొని మృతి చెందారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ రావు టీం, కమలాపూర్ సిఐ నవీన్, ఆర్ అండ్ బి డిఈ రాజు, ఆర్డిఓ ఇంచార్జీ రమేష్ రాథోడ్, వేణుగోపాల్ ప్రమాద స్థలాన్ని పరిశీలించి ప్రమాదం జరిగిన తీరును శాస్త్రీయంగా పరీక్షించి తగు సూచనలు చేశారు. ప్రమాదానికి అతివేగం, మూల మలుపు తిరుగుతూ, చీకటిగా ఉండడం కూడా ఒక కారణంగా గుర్తించి ఆ ప్రాంతంలో ఇక ముందు ప్రమాదాలు జరగకుండా తగు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు వాహనాలపై వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలని, మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లడ్ క్యాన్సర్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్‌పై అవగాహన

ప్రజాపక్షం /హనుమకొండ టౌన్ :రక్త క్యాన్సర్ బ్లడ్ క్యాన్సర్ గురించి ప్రజల్లో ఇంకా అనేక అపోహలు ఉన్నాయని, సరైన సమయంలో పరీక్షలు, చికిత్స తీసుకుంటే చాలా మంది రోగులు పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని ప్రముఖ హీమటాలజిస్ట్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ వైద్యుడు డాక్టర్ కరుణకుమార్ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఒక అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రక్త క్యాన్సర్ లక్షణాలు చాలా సార్లు సాధారణ అనారోగ్య లక్షణాల్లా కనిపిస్తాయని చెప్పారు.రక్త క్యాన్సర్ సాధారణ లక్షణాలు తరచుగా జ్వరం రావడం.తీవ్ర అలసట లేదా బలహీనత తరచుగా ఇన్ఫెక్షన్లు రావడంకారణం లేకుండా బరువు తగ్గడం శరీరంలో గడ్డలు లింఫ్ నోడ్స్ పెరగడం,తరచుగా రక్తస్రావం లేదా నీలి మచ్చలు రావడం,ఈ లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా హీమటాలజిస్ట్‌ను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ పై అపోహలు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ గురించి ప్రజల్లో చాలా భయాలు, అపోహలు ఉన్నాయని డాక్టర్ కరుణ కుమార్ తెలిపారు.ఆయన చెప్పిన ముఖ్య విషయాలు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ అనేది అనేక రక్త క్యాన్సర్లకు జీవితాన్ని రక్షించే చికిత్సఇది శస్త్రచికిత్స కాదని, ఎక్కువగా రక్త మార్పిడి ప్రక్రియలా ఉంటుందన్నారు.సరైన రోగి ఎంపిక, సరైన డోనర్, అనుభవజ్ఞులైన వైద్య బృందం ఉంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయన్నారు.ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంలో వేలాది మంది రోగులు ఈ చికిత్స ద్వారా కోలుకుంటున్నారు.ప్రారంభ దశలో గుర్తించడం ఎంతో ముఖ్యము రక్త క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స ఫలితాలు చాలా మెరుగ్గా ఉంటాయని ఆయన తెలిపారు. కాబట్టి ఆరోగ్యంపై సందేహాలు ఉన్నప్పుడు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రజల్లో రక్త క్యాన్సర్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ గురించి సరైన అవగాహన పెరగడం చాలా అవసరమని, అపోహలను నమ్మకుండా నిపుణుల సలహా తీసుకోవాలని డాక్టర్ కరుణ కుమార్ సూచించారు

## పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రత్యేక దృషి: కలెక్టర్

ప్రజాపక్షం/భూపాలపల్లి :కార్యక్రమాలు, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. నేటి నుండి ప్రారంభం కానున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో గురువారం వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పారిశుద్ధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సేవలను వేగవంతంగా అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో ఉన్న పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, డీపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జోనా, డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి,అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ డీఎల్ సి కమిటీలో ఆదివాసీలకు స్థానం కల్పించాలి

### మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు

ప్రజాపక్షం/మంగపేట :ములుగు జిల్లా గిరిజన ప్రాంతము షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతములో1957 మైనింగ్ యాక్ట్ ప్రకారం 1/59, 1/70,పెసా యాక్టు 1996,1998,పెసా యాక్ట్ 2011, రూల్స్ జీవో 66 ప్రకారము గిరిజన ప్రాంతములో ఓసి, బిసి, ఎస్సి, కులాల గిరిజనేతరుల దరఖాస్తు అధికారులు తీసుకోవద్దు అనేది గిరిజన చట్టాలు తెలుపుచున్నవి1359 ఫస్లీ ప్రకారము గిరిజన ప్రాంతములో గిరిజనేతరులు నిషేధించబడ్డారు గిరిజన ప్రాంతము లో ఎలాంటి రైట్ లేని గిరిజనేతర్లకు హక్కులు చట్టాలు లేవు వారికి పట్టా భూముల పేరుతో ఇసుక క్వారీలకు పర్మిషన్లు ఇవ్వద్దు ఒకవేళ ఇస్తే ఆదివాసి సంఘాలుగా అడ్డుకుంటాము అంటూ జిల్లా కలెక్టర్ ను కోరుతూ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల సంఘం అధ్యక్షులు తాటి నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా గిరిజన ఇసుక సొసైటీల పేరుతో రేసింగ్ కాంట్రాక్టర్ గిరిజనులను మోసం చేస్తూ గిరిజన ఖనిజ సంపద దొంగతనంగా లారీలల్లో అమ్ముకొని డబ్బు బాగా దోసుకోవడం జరుగుతుంది గిరిజన సంఘాలకు తెలియకుండా ఇసుక క్వారీలు రేజింగ్ కాంట్రాక్టర్లు పేరుతో గిరిజనేతరులు చేస్తే ఆదివాసి సంఘాల నుండి ప్రతిఘటించడం జరుగుతుంది. ఆదివాసి సంఘాల అనుమతితో ఇసుక క్వారీలు జిల్లా కలెక్టర్ మంజూరు చేయాలి. ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ, పరిరక్షణ సమితి డోలు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు దంపతుల వివాహ వార్షికోత్సవ పూజలు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజ మయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలను పురస్కరించుకొని కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దంపతుల గోత్ర నామాలతో ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చరణాల మధ్య స్వామి వారికి అభిషేక పూజలు,అర్చనలు శుభానంద అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులకు స్వామి వారి ఆశీస్సులు అందించి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేడుకున్నారు. పూజా కార్యక్



మాల అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను సాదరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్,ఆలయ మాజీ ధర్మకర్తలు మెంగాని అశోక్, గండేసిరి సత్యనారాయణ,సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్యమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెల్లి నాగరాజు, మాచర్ల అరుణ్, కిరణ్ గండేసిరి మధుసూదన్, దూది వెంకటస్వామి, ఆరవెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగాఉంటా: పరకాల మాజీ ఎమ్మెల్యే

ప్రజాపక్షం/ఆత్మకూరు : పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబాలు పార్టీకి బలమైన ఆధారం అని, వారికి ఎప్పటికీ అండగా ఉంటూ ఎల్లవేళలా కాపాడుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండల కేంద్రం, పెంచికల పేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పెరుమాండ్ల ఉప్పలయ్య, సముద్రాల సరోజన, నాగెల్లి పాణి, కలకోట్ల సరోజన కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు.కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి కష్టకాలంలోనైనా తాను అండగా ఉంటానని ధర్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ స్థలానికి హద్దులు ఏర్పాటు చేస్తాం

ప్రజాపక్షం/నడికూడ: నడికూడ మండల పరిధిలోని కంఠాత్మకూర్ గ్రామానికి సంబంధించిన పోచమ్మ తల్లి స్థలం కబ్జా గురైంది అనే నేపథ్యంలో సర్పంచ్ కొంగంటి తిరుపతి పోచమ్మ కమిటీ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో నడికూడ తహసిల్దార్ రాణికి వినతి పత్రం ఇవ్వగా ఈ సందర్భంగా స్థానిక మండల సర్వేయర్ నీ పంపించి పోచమ్మ తల్లి గుడికి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు.పోచమ్మ గుడి చుట్టూ వరి నాట్లు ఉండడంవల్ల భూమి సర్వే సాధ్యపడదాన్ని భావించి వరికోతల తర్వాత హద్దులు ఏర్పాటు చేస్తామని ప్రజలకు సర్వేయర్ లక్ష్మి ప్రసన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి,ఆలయ కమిటీ మెంబర్లు గ్రామ కరోబార్ మామిండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కెయులో టెక్నికల్ ఫెస్టివల్

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో మార్చి 6వ తేదీ (శుక్రవారం) ఉదయం 11.00 గంటలకు కళాశాల ఆడిటోరియంలో "రూబీ జెస్ట్—26 " టెక్నికల్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, రూబీ జెస్ట్—26 అధ్యక్షులు ఆచార్య కె. భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య ఎం. సదానందం, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక అతిథిగా వరంగల్ ఎన్.ఐ.టి స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య కె. కిరణ్ కుమార్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ టి. అర్చన, ఎం. వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం. సురేందర్ వ్యవహరిస్తారని ఆచార్య కె. భిక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ పోటీలల్లో ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రోగ్రాం డీ బగ్గింగ్ జరుగుతాయి అని, విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారు.

## నాగులమ్మను దర్శించుకున్న కాకులమర్రి దంపతులు



ప్రజాపక్షం/మంగపేట :ములుగు జిల్లా మంగపేట మండలం వాగొడ్డు గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీనర్సాపూర్ గ్రామంలోని శ్రీ నాగులమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఈ సందర్భంగా కాకులమర్రి దంపతులు మాట్లాడుతూ శ్రీ నాగులమ్మ మహా జాతర విజయవంతం కావాలని ప్రజల అందరి కోరికలు నెరవేరుస్తూ తెలంగాణాలో ప్రజలు అందరు సుభిక్షంగా ఉండేలా దీవించాలని అమ్మ శ్రీ నాగులమ్మను వారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుదుముల లక్ష్మీనారాయణ గ్రంథాలయ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మాజీ సొసైటీ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు, దంతనపల్లి నరేందర్, రఘు, పూజారి శ్రీనివాస్, , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి మునిగేలా నరేష్ పాల్గొన్నారు.

## బ్యాలెన్సింగ్ రిజర్వా యర్‌లో గుర్తు తెలియని మృతదేహం

**ప్రజాపక్షం/రాయపర్తి:**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయ్యింది. రిజర్వాయర్‌లో చేపలు పట్టే జాలర్లకు మృతదేహం కంట పడడంతో పోలీసులకు సమాచారం అందించారు. రిజర్వాయర్‌లో నీటి ప్రవాహం తగ్గడంతో మృతదేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హన్మకొండ కలెక్టర్‌ను సన్మానించిన మేయర్..

**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**ఇటీవల హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్‌ను గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నగర మేయర్ గుండు సుధారాణి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమిషనర్‌గా సేవలు అందిస్తూ హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా నియామకం కావడం సంతోషంగా ఉందని ప్రజలకు మరింతగా వారి సేవలు అందిస్తారని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎగ్జామినర్ ఆఫ్ అకౌ ంట్స జనార్ధన్, సిహెచ్ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఏంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, ఇఇ సంతోష్ బాబు, పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని పీచర గ్రామంలో గురువారం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేయు క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా అదేగ్రామానికి చెందిన మక్కల నాగరాజు అనే ట్రాక్టర్ డ్రైవర్ మహెంద్ర 475 ట్రాక్టర్ టిఎస్ 03 FC 3917 నెంబరు టిఎస్ 03 FC 3734 గల ట్రాలితో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఎస్ఐఎ సురేష్ తెలిపారు ఈసంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పీచర గ్రామానికి చెందిన ఇద్దరు పంచుల సమక్షంలో పట్టుకొని పంచనామ చేసికేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు .కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కానిస్టే బుల్ ఎన్ నగేష్,హోమ్ గార్డు తిరుపతి పాల్గొన్నారు.

## యువత దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలి

**ప్రజాపక్షం/జనగామటౌన్:** యువత దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్, ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఫర్ గర్ల్స్‌లో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా స్థాయి పోటీలు కళాశాల ప్రిన్సిపల్ డా. జి సంధ్యారాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడ్డాయి. నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు విద్యార్థులలో పెంపొందించడానికి యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. డీఎస్ వెంకన్న, వేణుగోపాల్‌రావు, ప్రసాద్‌రావు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అరుణకుమారి,పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబందించి రికార్డులను సీపీ పరిశీలించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలనిసిపి తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డిసిపిదార కవిత, కాజీపేట ఎసిపి ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్. ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి:**ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జడ్. పి.హెచ్.ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ కు సర్పంచ్ ముప్పు మానస మహేందర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఎన్ ఆర్ఈజీఎస్ నిధులు రూ. 19.90 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఈ కాంపౌండ్ వాల్ పనులను ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముప్పు మానస మహేందర్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ అశోక్ రెడ్డి, మండల నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి ,డాక్టర్ రమేష్, హింగే శ్రీకాంత్ , ఎంఈఓ చదువుల సత్య నారాయణ, ఉప సర్పంచ్ , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

### సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా పరీక్షలకు సిద్ధమవుతున్న టెన్త్ తరగతి విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీ నుండి హాఫ్ డే స్కూల్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టెన్త్ విద్యార్థులతో పాటు మిగతా తరగతుల విద్యార్థులు కూడా ఎండల తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా చూసుకోవాలని, తగినంత నీరు, మజ్జిగ, పండ్లరసాలు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే పిల్లలకు సమతుల్య ఆహారం ఇవ్వాలని, ఆరోగ్యానికి హానికరమైన జంక్ ఫుడ్ తీసుకోవడం తగ్గించాలని సూచించారు.పరీక్షల సమయంలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, సరైన విశ్రాంతి తీసుకుంటేనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించగలరని ఆయన తెలిపారు. ఎండల ప్రభావం నుంచి పిల్లలను రక్షించడం తల్లిదండ్రుల బాధ్యత అని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## వందేమాతరం విజేతలుగా కౌటిల్య విద్యార్థులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వందేమాతరం 15వ సెలబ్రేషన్స్‌ను పురస్కరించుకొని భారత వికాస్ పరిషత్ వారు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వము వంటి పోటీలలో కరీమాబాద్ ప్రాంతానికి చెందిన న్యూ కౌటిల్యాస్ సెయింట్ కామన్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఎం పూర్వజ మౌల్య 9వ, పి యశ్వంత్ 9వ, ఏ హాసిని 10వ ప్రథమ, ఎం సాయి రూపిని 8వ, ఎం ప్రకీర్తి 10వ, కే సహస్త్ర సాయి 9వ ద్వితీయ, కె ప్రవర్ష 10వ, పి లాస్య 8వ, కే మనస్విని 8వ తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ కోడం శ్రీధర్ మాట్లాడుతూ వందేమాతరం భారత వికాస్ పరిషత్ వారు ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో 8వ, 9వ, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇటీవల పోటీలను నిర్వహించారని, విజేతలకు బుధవారం కాకతీయ యూనివర్సిటీ విసి ఆచార్య కే ప్రతాపరెడ్డి, బివిపి తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు నాగశేకర గుప్త చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత మాట్లాడుతూ పోటీ ఏదైనా యోగా, టాలెంట్ టెస్టులు, వ్యాసరచన, జ్ఞాపకశక్తి, భగవద్గీత శ్లోకాలు, ఆటల పాటల పోటీలు ఏవైనా తమ పాఠశాల విద్యార్థులు అలవోకగా విజయం సాధిస్తారని విద్యార్థులు కొనియాడారు. కాజీపేట హనుమకొండ వరంగల్ ప్రాంత విద్యార్థులు పోటీలలో పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాలలో బహుమతులను గెలుచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో వెంకటేశ్వర స్వామి రథోత్సవం..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన వెంకటేశ్వరస్వామి సహిత పద్మవతి అలివేలు మంగ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రథోత్సవం నిర్వహించారు.రథోత్సవంలో భాగంగా ఉదయం బలిహర,తీర్థ ప్రపాద గోష్ట కార్యక్రమం నిర్వహించారు.ఆనంతరం గ్రామంలోని పురవీధుల్లో శేష వాహనంపై ఊరేగించారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ అధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమాల్లో వివిధ రకాల దేవతామూర్తుల వేషధారణ,మహిళల బోనాలు,కోలాటాలు,డప్పుచప్పుళ్ల భక్తులను ఆకట్టుకుంది.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేముల విజయపాల్ రెడ్డి,ఈవో వెంకటరావు,ప్రధాన అర్చకులు నందనాచార్యులు,రాంబాబు,జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ ,ఉప సర్పంచ్ కాస యాకయ్య,వార్డు మెంబర్ శేరు గోపి,అనుమాండ్ల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## యావత్ భారత దేశం మోదీ నామ స్మరణ

**ప్రజాపక్షం/నెక్కొండ:**ఇరాన్, అమెరియా మధ్య ఉద్రిక్తతలు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న వేళ, యుద్ధ వాతావరణంలో చిక్కుకున్న భారత పౌరులను స్వదేశానికి రప్పించడంపై దేశవ్యాప్తంగా చర్చ మొదలయ్యింది. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు మోడీ అనే నినాదాలు వినిపిస్తున్నాయి. ఇరాన్ ప్రాంతంలో పెరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో ఉన్నత విద్య, ఉపాధి కోసం అక్కడికి వెళ్ళి భారతీయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో భారత ప్రభుత్వం వేగంగా స్పందించి, మతం, ప్రాంతం అనే తేడా లేకుండా ప్రతి భారత పౌరుడి భద్రతలకు ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగార్థులు సురక్షితంగా స్వదేశానికి చేసుకునేలా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దౌత్యపరమైన చర్యలు, సమన్వయ కృషి దేశ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. విదేశాంగ శాఖ ఆద్వర్యంలో జరిగిన రక్షణ చర్యలు వేగవంతంగా అమలు కావడంతో అనేక మంది భారతీయులు సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. ప్రపంచ రాజకీయాల్లో క్లిష్ట సమయాల్లో చాణక్య నీతిని అనుసరిస్తూ నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం మరోసారి తన దౌత్య నైపుణ్యాన్ని ప్రదర్శించిందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశంలోని అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలు ఈ చర్యలను స్వాగతిస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. దేశ ప్రయోజనాలను కాపాడడంలో రాజనీతి, దౌత్యం, మానవత్వం అనే మూడు మూలాధారాలను సమన్వయపరిచిన తీరు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతే తమ మొదటి ప్రాధాన్యమని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ నాయకత్వంపై విశ్వాసం మరింత బలపడిందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఇండియా-యుఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దు

**ప్రజాపక్షం/వరంగల్ :** కేంద్ర ప్రభుత్వాం ఇండియాయూఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు, చిర్ర సూరి, కుసుంబ బాబూరావు, ఓదెల రాజయ్య, మైదం పాణి అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా సమావేశం సుధమల భాస్కర్ అధ్యక్షత నగరంలోని ఓంకార్ భవన్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1 నుండి 9 వరకు గ్రామాలలో సభలు, మార్చి 10 నుంచి ఏప్రిల్ 13 వరకు జిల్లా వ్యాప్తంగా మహాపంచాయత్‌లు, 9వ తేదీన మచ్చాపూర్ సెంటర్లో జరుగు కార్యక్రమంలో జయప్రదం చేయాలన్నారు. ఇండియాయూఎస్ వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయొద్దని, విద్యుత్ బిల్లును తిరస్కరించాలని, విత్తన బిల్లు, నాలుగు కార్మిక కోడ్‌లు, వీబీజీ రామ్‌జీ చట్టం రద్దు, ఎంఎస్పీ సి2.5 శాతం కోసం చట్టపరమైన హామీ, రుణ మాఫీ, భూసేకరణ చట్టం2013 అమలు వంటి ప్రధాన డిమాండ్లు సాధించే వరకు స్వతంత్ర పోరాటాలను, అలాగే కార్మిక సంఘాలతో కలిసి ఐక్య పోరాటాలను తీవ్రతరం చేయాలన్నారు.

## సేవాభావాన్ని చాటుకున్న సర్పంచ్ అనిత నర్సింగరావు



**ప్రజాపక్షం/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన సర్పంచ్ మరిజే అనిత నర్సింగరావు గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలోని పేదింటి ఆడపిల్లల వివాహలకు సహాయ సహకారాలు అందించడం కోసం వినూత్నంగా ఆలోచిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. తనకు వచ్చే నెలసరి సర్పంచ్ వేతనాన్ని గ్రామంలోని ఆడపడుచుల వివాహానికి సహాయంగా గురువారం అదే పీచర గ్రామానికి చెందిన మరిజే రజితలక్ష్మ ణ్ దంపతుల కుమార్తె వైష్ణవి వివాహం నరేష్ తో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై రూ.5,016 లను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలో ముందుకు వచ్చి పేద కుటుంబాలకు అండగా నిలువడం గొప్ప విషయమని గ్రామ పెద్దలు, స్థానికులే కాకుండా మండల ప్రజలు సైతం అభినందిస్తూ వారి సేవా స్ఫూర్తిని ప్రశంశిస్తున్నారు.గ్రామ అభివృద్ధితో పాటు అనునిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ మండలంలో ఆదర్శ ప్రజా ప్రతినిధిగా కొనియాడబడుతున్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అదికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికపై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరలో ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సేవలు సమర్ధవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు. నేడు మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబందిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా పాలన , ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతి రోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజు వారి ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి సమస్యలు తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేవంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సిఇఒ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి డా. శివప్రసాద్ డిఆర్‌డిఒ జ్యోతి డిడబ్ల్యూ ఒ లలితకుమారి, జిల్లా వైద్యాధికారి ,డా .వసంతరావు, హౌసింగ్ పిడి చలపతి రావు, మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు ఎంపిడిఒలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్– రేగోడు బస్సును పునరుద్ధరించాలి




**ప్రజాపక్షం/రేగోడ్ :** మెదక్ జిల్లా కేంద్రం వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెదక్ డిపోకు చెదిన బస్సు ఉదయం, సాయంత్రం మెదక్ నుంచి పెద్ద శంకరంపేట రేగోడు వరకు రెండు ట్రిప్పులు నడిపించే వారని రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు మెదక్– రేగోడు బస్సును వెంటనే పునరుద్ధరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రామాయంపేట :** ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెందిన నడిపోల్ల రేఖయ్య కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని ఆర్.వెంకటాపూర్ గ్రామానికి చెందిన రేఖయ్య మృతి చెందడం బాధించిందని ప్రకటించిన రాజిరెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇలాంటి కష్ట సమయంలో బాధిత కుటుంబానికి సమాజం అండగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, నరేష్, ఎల్లయ్య, యాదయ్య, నాగమల్లయ్య, రాములు, సునీల్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## తార కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవ శాస్త్రం, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును " ది ఫ్యూచర్ ఆఫ్ సైన్స్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, బయోలాజికల్ రిసెర్చ్" అనే అంశం నిర్వహించడం జరగుచున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. ఈ సదస్సు మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం సంయుక్త డైరెక్టర్లు ప్రొఫెసర్ బాలబాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారని తెలిపారు. కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రాజేంద్ర సింగ్, ప్రొఫెసర్ బాల బాస్కర్ మాట్లాడుతూ కళాశాలలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించడం సంతోషమని ఈ సదస్సుకు ఎంపిక చేయబడిన అంశం జీవశాస్త్రంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉందని, సాంకేతిక సెషన్లలో వచ్చే నిపుణలు వారి సూచనలు దృష్టిలో ఉంచుకొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రధాన కళాశాలలో తార ప్రభుత్వ కళాశాల ఒకటని ఈ కళాశాల అభివృద్ధికి కావలసిన పూర్తి సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, వివిధ రాష్ట్రాల నుండి రిసెర్చ్ స్కాలర్స్ ఈ కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ నాగ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మిథున్‌కుమార్, రాథోడ్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన రజిత లక్ష్మణ్, దంపతుల కుమార్తె నందిని వివాహానికి గురువారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు సహకారంతో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పథకాలను అర్హులైన వారికి అందజేయడంతో పాటు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి చింతల స్వామి, రావిపల్లి రవీందర్ రెడ్డి, రంగరాజ కిషన్, వార్డు మెంబర్ బ్యాగరి రాజేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు రంగ శేఖర్, బురాని లక్ష్మీ నర్సింహులు, బొడిగె ఎల్లం, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మెదక్ జిల్లా ఎస్‌పి డివి శ్రీనివాసరావు ఆదేశానుసారం అల్లాదుర్గం దాక్ బంగ్లా చౌరస్తా వద్ద గల వివిధ దుకాణాలలో గురువారం డాగ్ స్క్వాడ్ బృందం చే ఎస్ఐ శంకర్ ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, దుకాణాలలో ఎవరైనా మత్తు పదార్థాలను గంజాయి మాదకద్రవ్యాలను అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాధకద్రవ్యాలపై ఎవరికైనా నమ్మదగిన సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు డాగ్ స్క్వాడ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల కళ్లల్లో ఆనందమే..ప్రభుత్వం లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే తూకుంట నర్సారెడ్డి



**ప్రజాపక్షం / గజ్వేల్ :** పేదవాడి కళ్లల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ లో ఇందిరమ్మ ఇంటిని గృహప్రవేశం చేయించిన సందర్భంగా ఆయన నేతలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ షరీఫ్‌తో కలిసి మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గానికి 35 వేల ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సొంత స్థలం ఉన్న నిరుపేదలు నేరుగా తమను సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నేతలు నాయిని యాదగిరి, గుంటుకు శ్రీనివాస్, నక్క రేగొండ గౌడ్, రాములు గౌడ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, రామరాజు, గుండు లక్ష్మణ్, నేత నాగరాజు, సురేష్ పాల్గొన్నారు.

## సౌర విద్యుత్‌తో విద్యుత్ ఛార్జీలు తగ్గించుకోవాలి: కలెక్టర్

**ప్రజాపక్షం / మెదక్ :** సౌర విద్యుత్ ఉపయోగించుకొని విద్యుత్ ఛార్జీలు తగ్గించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పిఎం సూర్య ఘర్ ప్రచార వాహనాన్ని కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లా ప్రజలందరూ గృహాలపై సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. ఈ వాహనం మెదక్ జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాలు పర్యటించి పథకం గురించి అవగాహన కల్పించాలన్నారు. పథకం యొక్క ప్రయోజనాలను ఎలా పెంపొందించాలో మార్గనిర్దేశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాని విజయవంతం చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆధికారులను కోరారు. గురువారం మున్సిపల్ కార్యాల యంలో మున్సిపల్ ఆధికారులకు, వార్డు అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ 99రోజుల ప్రణాళికలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ స్వాములై పని చేయాలని, పట్టణంలోని ప్రతి వార్డు పరి శు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం వార్డు అధికారుల బాధ్యతని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ సంపత్‌రావు, టిఒ రోహిత్, ఎస్‌టిఐ బాల ఎల్లం, ఎ డి ఎం సి సంతోషిమాత, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/టేక్మాల్ :** మెదక్ జిల్లా, మండల పరిధిలోని అచ్చన్నపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనానికి స్థానిక ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, ట్రాన్స్‌కో మెంబర్ మల్లారెడ్డి, సీనియర్ నాయకులు, అచ్చన్నపల్లి గ్రామ సర్పంచ్ సాయిలు గౌడ్, ఉప సర్పంచ్ విజయ, వార్డ్ సభ్యులు దారప్ప, శ్రీశైలం, భాస్కర్, శేఖర్ గౌడ్, స్వరూప, కవిత ఉమ్మడి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గుల్ల రాజయ్య, మండే సత్తయ్య, తుడుం పాపయ్య, లక్ష్మయ్య, దశరథ్, బాలయ్య, నాగయ్య, గోపాల్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణోత్సవం

**ప్రజాపక్షం/టేక్మాల్ :** టేక్మాల్ మండల పరిధిలోని తంపులూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం గ్రామంలో స్వామి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ ఆహారభద్రత చట్టం 2013ను పకడ్బందీగా అమలు చేయాలి




**ప్రజాపక్షం/ సిద్దిపేట :** జాతీయ ఆహారభద్రత చట్టం 2013ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. గురువారం ఐటిఓసి సమావేశ మందిరంలో డిస్ట్రిక్ లెవేల్ విజిలెన్స్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించి జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద వారికి ఆహారభద్రత కల్పించటంలో భాగంగా జిల్లాలోని 26 మండలాల్లో గల 686 చౌకదర దుకాణాల్లో పరిధిలో 3లక్షల,33వేల 332 ఆహార భద్రత కార్డులు ద్వారా 10 లక్షల 37వేల 262 లబ్దిదారులకు ప్రతినెల 65 83 మెట్రిక్ టన్నుల సన్నబియం సరఫరా చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమం, వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లో ఆహారం, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆహారభద్రత కోసం కల్పించిన ఈ వసతులు లబ్దిదారులకు అందేలా అధికారులు వందశాతం పర్యావేక్షించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లతో పాటు అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ చేస్తామన్నారు. హస్టళ్ల నుండి వర్కర్స్ వంట సరుకులు బైటకు తీసుకెళ్లకుండ హస్టళ్ల లో సిసి కెమెరాలు పెట్టాలని. మెనుప్రకారం క్వాలిటీ , క్వాంటిటీ ఆహారం అందించాలన్నారు. అన్ని హాస్టళ్ల లో పిల్లలు ఇబ్బంది పడకుండ తాగునీరు,మరుగుదొడ్లు. సౌకర్యం సమస్య రాకుండ చూడాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార పదార్థాల నాణ్యత పర్యావేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి నియమిస్తామన్నారు. సిద్దిపేట, గజ్వేల్, ఎస్సీ వేల్ఫేర్ పోస్టు మెట్రిక్ విద్యార్థులకు వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో జరిగే క్రయ,విక్రయాల్లో తూనికలు, కొలతల్లో మోసంతో ప్రజలు ఇబ్బంది పడకుండ తనిఖీ లు చేయాలని కొలతల అధికారిని సూచించారు. విశి ష్ట అతిథిగా పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వార పేద పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యావేక్షించాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ టీచర్, అయా పోస్టుల ఖాళీలను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి తనూజ, సివిల్ సప్లయ్ మేనేజర్ గోపికృష్ణ, జి ల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జైదేవ్ ఆర్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్., జిల్లా తూనికల కొలతల అధికారి శివరంజని, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, సంక్షేమాధికారి శారద, ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కుదుదరుపల్లి గ్రామంలో డ్రైనేజీలు, రోడ్లు శుభ్రం చేసామని అన్నారు.ఈ సందర్భంగా వివిధ వార్డుల్లో పరిశుభ్రతను పరిశీలించారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉ న్నా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిశ్కరించడానిక కృషి చేస్తామని అన్నారు. గ్రా మ ప్రజలు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధా న్యం ఇవ్వాలని దీంతో రోగాలు రాకుండా కా పాడుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/దేవరుప్పుల :** మండల కేంద్రంలో రామరాజుపల్లిలో పలు గ్రామాలలో వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరుకుంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, సర్పంచ్ రవి, మాజీ ఎంపీపీ సోమయ్య, సుందర్, నరసింహులు, యాదగిరి పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో మాసంపల్లి శివ ప్రతిభ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ ఫలితాలలో మండలంలోని కడవెండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మాసంపల్లి శివ అద్భుత ప్రతిభ కనబరిచాడు. శివ ఉత్తమ మార్కులు సాధించి సాల్కర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థికి 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఏడాదికి రూ.12వేలు మొత్తం రూ.48వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనం అందించనుంది. దీంతో శివను హెచ్‌ఎం డా. ఎన్ ఎన్ రాజు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మోహన్, ప్రభాకర్, శ్రీనివాస్, శీను అభినందించారు.

# మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘనంగా సన్మానం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** రామాయంపేట మున్సిపల్ కౌ న్సిలర్లుగా నూతనంగా ఎన్నికైన లావణ్య రాజు సేటుకు, మద్దెల మాధవి రమేష్, కే వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు దయాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ, మా గ్రామానికి చెందిన ముగ్గురు కౌన్సిలర్లుగా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ గా లావణ్య రాజు సేటు నిత్యం ప్రజాసేవలో ఉంటూ అడుగడుగునా అందరికీ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను చేస్తున్న రాజు సెట్ కు ఆ భగవంతుడు ఇంకా ఉన్నత పదవులు అధిరోహించే విధంగా అవకాశాలు కలిగించాలని ఆభగవంతుని కోరుకుంటున్నాను అన్నారు. రామాయంపేట మున్సిపాలిటీనీ జిల్లాలోనే ఉత్తమ మున్సిపాలిటీగా దిద్దుతాడని పూర్తి గ విశ్వాసిస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధ రాములు, కైలాసం, మహిపాల్, మాజీ ఎంపీటీసీ రాజలింగం గౌడ్, రవీందర్ రెడ్డి, రాధాకృష్ణ అక్కల దుబ్బరాజు, సోమన్న సుధాకర్, సత్యం, చంద్రం, లంబాడి స్వామి, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ..



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** గ్రామ పరిశుభ్రతే లక్ష్యంగా సర్పంచ్ హసీనా బానోఅక్బర్ ఖాన్ సమస్యలు తెలుసుకుంటూ త్వరితగతిన పరిశ్కరిస్తూ గ్రామ ప్రజలతో కలిసిపోతున్నారు.గురువారం మండల కేంద్రంలోని వార్డుల్లో తిరుగుతూ వార్డుల వారిగా ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్నారు.ఇందులో భాగంగా మండలకేంద్రంలోని 8 వ వార్డులో పరిశుభ్రతను పరిశీలించి రోడ్డుకిరువైపుల ఉన్న వ్యర్థాలు,చెట్లను తోలగించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకుని రావాలని వెంటనే పరిశ్కరించే దిశగా కృషి చేస్తామని అన్నారు.గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యత నిస్తూ ప్రతీ రోజు గ్రామ పరిసరాల పరిశుభ్రత పనులు నిర్వహిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుంగల శ్రీజ,వార్డు సభ్యులు చీర్లవంచ చంద్రశేఖర్,మహ్మద్ బిన్అలి,నల్లబూగ సమ్మయ్య,నయూమొద్దీన్,కొండపల్లి రాములు పాల్గొన్నారు

## ఇస్లామియా బిఎడ్ కళాశాలలో ఖురాన్ పారాయణం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వరంగల్ పట్టణంలోని ఇస్లామియా బిఎడ్ కళాశాలలో ఖురాన్ పారాయణం(సమాతే ఖురాన్) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాఫీజ్ ఏ ఖురాన్ పండితుడు మొహమ్మద్ హిఫ్జుర్ రెహమాన్ ప్రధాన ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఖురాన్ ఆయతుల తిలావత్‌తో ప్రారంభమై, సమాతే ఖురాన్ పూర్తి కావడంతో ప్రత్యేక దువా నిర్వహించారు. రాష్ట్రం, దేశం, సమాజం, విద్యార్థుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం కళాశాల సెమినార్ హాల్‌లో మొహమ్మద్ హిఫ్జుర్ రెహమాన్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ వెంకట్ రామ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఇలాంటి ఆధ్మాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందిస్తాయని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ అక్రమ్ ఖురాన్ మహత్యాన్ని వివరించి విద్యార్థుల జీవితంలో నీతి, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం దువాతో పాటు ఉపవాస విరమణ ఏర్పాట్లు చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

### ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల నార్మణం పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిధిలోని తిగుల్‌లో నూతనంగా మంజూరైన లబ్దిదారులు సరదగాని సంపతి, పోచయ్య ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇండ్లు పూర్తైన వాటికి త్వరలోనే గృహప్రవేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించారు.

## నేడు ఎమ్మెల్యే సునీతా రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకుఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొ ని శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆ యన మాట్లాడుతూ, ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం నర్సాపూర్ పట్టణంలోని షాది ఖానాలో సాయంత్రం 6 గంటలకు ఉంటుందని తెలిపారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

## మహాత్మా గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/నర్సాపూర్ : జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బోర్లపు శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం ఆయన నర్సాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రమైన మెదక్ తో పాటు తూప్రాన్ సమీపంలోని తాత పాపానపల్లిలో మహాత్మా గాంధీ విగ్రహాలను కొందరు పథకం ప్రకారం ధ్వంసం చేశారని అన్నారు. దేశానికి అహింసా సత్యాగ్రహాలతో స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అటువంటి మహనీయుడి విగ్రహాలను ధ్వంసం చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మెదక్ తో పాటు తాత పాపాన్ని పల్లిలో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్యవైశ్య సంఘం తో పాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు.

## పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ప్రచార రథం ప్రారంభం




**ప్రజాపక్షం/జనగామటౌన్:** దేశంలో ఒక కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చడానికి పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా ప్రతి విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్‌పై సోలార్ ప్లాంట్ ఏర్పాటుచేసుకుని విద్యాత్ బిల్లులు తగ్గించుకోవాలని, కర్బన ఉద్గారాలు జీరో స్థాయికి తేవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విస్తృత అవగాహన కల్పించడానికి ఉద్దేశించిన ప్రచార రథాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ పర్యావరణ హితమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ ఎస్ఈ సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.